- నిరుపేదలను పట్టించుకోరా?
- అర్హుల పేర్లు ఎందుకు లేవని ప్రజల నిలదీత
- గందరగోళంగా గ్రామ సభలు
- సమాధానం చెప్పలేక అధికారుల మౌనం
- కొన్నిచోట్ల ప్రశ్నిస్తున్న ప్రజలపై పోలీసుల జులుం

భీమదేవరపల్లి: కొత్తపల్లిలో అధికారులను నిలదీస్తున్న యువకుడు

ఎల్కతుర్తి : ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్

ఆత్మకూరు : అధికారులను నిలదీస్తున్న యువకులు

కాంగ్రెసోళ్లకే సంక్షేమ పథకాలా?

న్యూస్ నెట్‌వర్క్, జనవరి 22 : 'కాంగ్రెసోళ్లకే సంక్షేమ పథకాలా? నిరుపేదలను పట్టించుకోరా? అర్హుల పేర్లు సంక్షేమ పథకాల ఫైనల్ లిస్టులో ఎందుకు లేవు. ఇష్టానుసారంగా లిస్టు తయారు చేశారు.' అని గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. ఎక్కడికక్కడ ప్రజల నిలదీతతో అధికారులు సమాధానం చెప్పలేక మౌనం వహించారు. మరికొన్ని చోట్ల నిలదీస్తున్న పేదలను పోలీసులు బలవంతంగా పక్కకు లాక్కెళ్లారు. దీంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారుల నిలదీత..

ఆత్మకూరు : రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో తమ పేర్లు లేవని మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో మహిళలు, యువకులు అధికారులపై మండిపడ్డారు. కటాక్షపురం, లింగమడుగుపల్లి, చౌళ్లపల్లి గ్రామాల్లో అర్హులైన వారి లిస్టును అధికారులు చదివి వినిపించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఇండ్లు, రేషన్‌కార్డుల లిస్టులో అర్హులైన తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించారు. సూరారంలో ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు కేటాయిస్తున్నారని ఏవో రాజ్‌కుమార్‌ను నిలదీశారు. ప్రశ్నిస్తున్న వారితో ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడి సముదాయించారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, ఇప్పుడు లిస్టులో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ ఆర్డీవో రమేశ్‌రాథోడ్ చెప్పారు. కోతులనడుమలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, సహకార సొసైటీ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఎంఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

రూ. 2లక్షలు రుణమాఫీ ఏమైంది?

భీమదేవరపల్లి : మండలంలోని చంటయ్యపల్లి, ధర్మారం, గట్లనర్సింగాపూర్, మాణిక్యాపూర్, ముల్కనూర్, రంగయ్యపల్లి, సాయినగర్, కొత్తపల్లి గ్రామాల్లో సభలు జరిగాయి. ముల్కనూరులో ప్రభుత్వం ఇస్తామన్న రూ. 2లక్షల రుణమాఫీ ఎందుకివ్వలేదని సుంచు రాంబాబు అధికారులను నిలదీశారు. తనకు ఇల్లు లేదని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తన పేరు ఎందుకు లేదని మాడుగుల భిక్షపతి ప్రశ్నించారు. తన ఇల్లు పురాతనమైనదని, అన్నదమ్ముల పొత్తులో ఉన్నదని, బంగ్లా అని సాకు చెప్పి వృద్ధుడినైన తనకు ఇల్లు ఎందుకు మంజూరు చేయరని మాడిశెట్టి రాములు అధికారులపై మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీపై సుంచు రాంబాబు మాట్లాడుతుంటే పోలీసులు అక్కడి నుంచి పంపించారు. కొత్తపల్లి గ్రామసభలో పంచాయితి కార్యదర్శి లిస్టు చదువుతుండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నరు.. అర్హులకు ఇస్తలేరని గ్రామస్తులు మండిపడ్డారు. ఈ క్రమంలో వనపర్తి కుమారస్వామి తీవ్ర స్థాయిలో అధికారులపై విరుచుకుపడ్డాడు. ఒక గుంట భూమిలో ముగ్గురం అన్నదమ్ములం ఉంటున్నాము. గుంట వ్యవసాయ భూమి కూడా లేదు. ఇందిరమ్మ ఇంటి జాబితాలో మా పేరు రాలేదు. కానీ పదెకరాల వ్యవసాయభూమి ఉండి రెండిండ్లు ఉన్నవాళ్ల పేరు వచ్చిందని వాపోయారు. కాగా, పోలీసులు అతడిని పక్కకు తీసుకెళ్లి సముదాయించారు. గట్ల నర్సింగాపూర్ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు జరిగాయని బొల్లంపల్లి అజయ్ ఆరోపించాడు. రీ సర్వే చేయాలని డిమాండ్ చేశాడు.

ఐనవోలు : కక్కిరాలపల్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులను పక్కకు లాక్కెళ్తున్న పోలీసులు

రసాభాసగా సభలు..

ఐనవోలు : ప్రజాపాలన గ్రామసభలు రసాభాసగా కొనసాగుతున్నాయి. పంథిని, పెరుమాండ్లగూడెం, కక్కిరాలపల్లి గ్రామాల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. భూమి సాగు చేస్తున్నా రైతు భరోసా నుంచి తమ పేరు తొలగించారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమి ఉన్న వారిని ఎంపిక చేశారని, రేషన్‌కార్డ్స్ లబ్ధిదారుల ఎంపికలో ప్రజాపాలన దరఖాస్తులను కాకుండా వేరే జాబితాలో ఉన్న పేర్లను తీసుకున్నారని కక్కిరాలపల్లి గ్రామసభలో అధికారులను నిలదీశారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ గ్రామస్తులతో మాట్లాడారు. కాగా, ప్రభుత్వ తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ రాణి, ఎంఈవో ఆనందం పాల్గొన్నారు.

జిరాక్స్ సెంటర్ వద్ద గుమిగూడిన ప్రజలు

వరికోల్‌లో ప్రొటోకాల్ రగడ..

నడికూడ : మండలంలోని వరికోల్ గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ సమావేశం పోస్టర్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫొటో లేకపోవడంతో స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామ అభివృద్ధి ప్రదాత అయిన ఎమ్మెల్సీ ఫొటో ఎందుకు పెట్టలేదని గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా లిస్టులో తమ పేర్లు లేకుండా ఎలా చదువుతారని కొందరు నిలదీస్తున్న క్రమంలో అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, పోలీసుల జోక్యంతో తూతూ మంత్రంగా సభ కొనసాగించారు. గ్రామ సభ పోస్టర్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి ఫొటో పెట్టని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

అధికారులపై ప్రశ్నల వర్షం..

కమలాపూర్ : మండలంలో అధికారులపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ఉప్పల్, అంబాల, పంగిడిపల్లి, మర్రిపల్లి, లక్ష్మీపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో సంక్షేమ పథకాల లిస్టులో అర్హులైన తమ పేర్లు ఎందుకు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో బాబు, నాయబ్ తహసీల్దార్ శోభారాణి, ఎంపీవో రవి, పీఆర్ఏఈ మధు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు..

దామెర/శాయంపేట/ధర్మసాగర్ : మండలంలోని దమ్మన్నపేట, తక్కళ్లపహాడ్, దామెర, వెంకటాపురం గ్రామాల్లో గ్రామ సభలు బుధవారం జరిగాయి. తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి మాట్లాడుతూ.. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఎంపీవో రంగాచారి, ఎంఈవో రాజేశ్‌కుమార్, ఏపీవో శారద, జీపీ కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, మణిదీప్ పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని కొత్తగట్టుసింగారం, గట్లకానిపర్తి, నర్సింహులపల్లి, ఆరెపల్లి, హుస్సేన్‌పల్లి, మైలారం, జోగంపల్లి గ్రామాల్లో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీవో రంజిత్‌కుమార్, ఏపీవో అనిత గ్రామ సభలు నిర్వహించారు. గట్లకానిపర్తిలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను చదివిన తర్వాత పలువురు తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించారు. ఎస్సై పరమేశ్ నర్సింహులపల్లి గ్రామ సభకు హాజరయ్యారు. ధర్మసాగర్ మండలంలోని పెద్దపెండ్యాల, దేవునూరు, జానకీపురం, కరుణాపురం, కాశగూడెం, సాయిపేట, సోమదేవరపల్లె గ్రామాల్లో సభలు నిర్వహించారు. డీఎల్‌పీవో గంగా భవానీ, ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు..

హనుమకొండ : వార్డు సభల నిర్వహణపై అధికారులు సమయపాలన పాటించడం లేదు. 30వ డివిజన్ బాలసముద్రంలోని వాటర్ ట్యాంక్ ఆవరణలో జరిగిన సభకు ప్రజలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 11గంటల వరకు కార్పొరేటర్, ఒక అధికారి మాత్రమే వచ్చారు. దీంతో కార్పొరేటర్ రావుల కోమల-కిషన్ అధికారులు రాకపోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యంగా వచ్చిన అధికారులు సరిపడా దరఖాస్తులు తీసుకురాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్గర జిరాక్స్ సెంటర్ ఉంది.. అక్కడికి వెళ్లి దరఖాస్తులు తీసుకొచ్చుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని పలువురు మండిపడ్డారు. ఉచితంగా ఇచ్చే దరఖాస్తులకు డబ్బులు చెల్లించి తెచ్చుకోవాలా? అని నిలదీశారు. 49వ డివిజన్‌లో నిర్వహించిన వార్డు సభలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్ తెలిపారు. మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవీరెడ్డి, ఆర్ఐ దశరథరాంరెడ్డి పాల్గొన్నారు.

వార్డు సభల్లో వినతుల వెల్లువ..

వరంగల్ : గ్రేటర్‌లో ఇప్పటి వరకు 38 డివిజన్లలో నిర్వహించిన వార్డు సభల్లో 21,593 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో రేషన్ కార్డుల కోసం 14,280, ఇందిరమ్మ ఇళ్ల కోసం 7313 మంది దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం తూర్పులోని 13,20,23,26,32,34,38,41, పశ్చిమలోని 4,29,30,49,53,63, వర్ధన్నపేట పరిధిలోని 43 ,45,56, పరకాల పరిధిలోని 17 డివిజన్లలో వార్డు సభలను నిర్వహించారు. 29వ డివిజన్‌లో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సభలు జరిగే డివిజన్లు..

వరంగల్ తూర్పు నియోజవర్గంలోని 18,21,24,27, 33,35,39,42 డివిజన్లు, పశ్చిమలోని 5,8,10,48,60, 62, వర్ధన్నపేటలోని 2,3,44,55,64, పరకాల నియోజవర్గంలోని 15వ డివిజన్‌లో సభలు నిర్వహించనున్నారు.

దిగి వచ్చిన రాష్ట్ర సర్కారు

సివిల్ సప్లయ్ హమాలీల కూలి రేట్లు పెంపు

హనుమకొండ, జనవరి 22 : సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన సమ్మెతో రాష్ట్ర సర్కారు దిగి వచ్చింది. గతంలో హమాలీ కార్మిక సంఘం నాయకులతో ఒప్పందం చేసుకున్న ప్రకారం రేట్ల పెంపు అమలు చేస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం హనుమకొండలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి సర్క్యులర్ ప్రతులను హమాలీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజుగౌడ్ మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం కూడా పెంచిన రేట్లను అమలు చేయకుండా ఇన్ని రోజులు ఆపలేదన్నారు. పెంచిన రేట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవోను సవరించి దహన సంస్కారాలకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లు రూ.30 వేలకు పెంచాలన్నారు. సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుక్కల మల్లయ్య, కొనుపుల భిక్షపతి, యాకయ్య, కుమార్, దాసరి ఐలయ్య, ఆకుల సుధాకర్ ఏఐటీయూసీ నాయకుడు మహేందర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అపోహలు వద్దు

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మడికొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నయీంనగర్/మడికొండ, జనవరి 22 : సంక్షేమ పథకాలపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 53వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వార్డు సభకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రేణుకుంట్ల ప్రవీణ్, కావ్య, మహేందర్, అజీజుల్లాబేగ్, రహిమున్నీసాబేగం, శ్యామ్, రవీందర్, రాజేశ్ పాల్గొన్నారు. అలాగే గ్రేటర్ 63వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వార్డు సభకు ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కార్పొరేటర్లు విజయశ్రీ, జక్కుల రవీందర్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి పాల్గొన్నారు. కడిపికొండలో కాజీపేట తహసీల్దార్ భావ్‌సింగ్, కార్పొరేటర్ నాగేశ్వర్‌రావు దరఖాస్తులు స్వీకరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ న్యూబస్టాండ్ రోడ్ హనుమాన్ టెంపుల్ నుంచి అలంకార్ వెళ్లే మార్గంలో రూ.3.5కోట్లతో స్మార్ట్‌సిటీలో భాగంగా రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి శంకుస్థాపన చేశారు. దశల వారీగా అన్ని వార్డుల్లో సైడ్ డ్రెయిన్, సీసీ రోడ్ల పనులు చేస్తున్నామన్నారు. కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రవికుమార్, తోట ప్రకాశ్, అంబటి కుమారస్వామి, తోట శ్రీనివాస్, కరువు దశరథం పాల్గొన్నారు.

కోర్టును సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

పరకాల : స్థలం వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య

పరకాల/హనుమకొండ/నడికూడ, జనవరి 22 : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టును కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. అనంతరం సబ్ జైలు విస్తరణ, కోర్టులో జడ్జి బంగ్లా నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలం వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, సీఐ క్రాంతి కుమార్, తహసీల్దార్ వెంకటభాస్కర్ పాల్గొన్నారు. ఈ నెల 24న నిర్వహించనున్న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీను, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాంరెడ్డి, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీలత, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ అవంతి, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ దొమ్మేటి కల్యాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్ కుమార్, సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి పాల్గొన్నారు. నడికూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ సైన్స్ ల్యాబ్, సావిత్రీభాయి పూలే గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తహసీల్దార్ నాగరాజు పాఠశాలకు రూ.15వేల ఆర్థికసాయం చేశారు.

తల్లీకొడుకుల అదృశ్యం

ఆత్మకూరు, జనవరి 22 : ఆత్మకూరుకు చెందిన తల్లీకొడుకులు వడ్డేపల్లి మాధవి(35), సాయిరితేశ్ (11) అదృశ్యం అయినట్లు మామ వడ్డేపల్లి కోటయ్య బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోటయ్య కుమారుడు కిరణ్ నిజామాబాద్‌కు బతుకుదెరువు కోసం వెళ్లాడు. ఈ నెల 4న కిరణ్ బైక్ పైనుంచి పడిపోగా, ఆత్మకూరుకు తీసుకొచ్చారు. ఈ నెల 21న హెల్త్ చెక్ అప్ కోసం కిరణ్‌ను హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వచ్చే సరికి మనమడు సాయి రితేశ్ దుకాణానికి వెళ్లాడు. చాలాసేపటి వరకు రాకపోవడంతో అతడిని తీసుకొస్తానని తన కోడలు మాధవి వెళ్లింది. ఇద్దరు ఎంత సేపటికీ రాకపోవడంతో అందరం కలిసి వెతికినా కనిపించకపోవడంతో కోడలు అమ్మ వాళ్ల ఇంటికి ఫోన్ చేయగా, వారు రాలేదని చెప్పారు. ఈ మేరకు కోటయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు.

ఆత్మహత్య చేసుకుంటానని తండ్రికి కొడుకు కాల్

- డయల్ 100కు ఫోన్ చేసిన కుటుంబసభ్యులు
- సిగ్నల్ ఆధారంగా కొడుకును పట్టుకున్న పోలీసులు

శాయంపేట జనవరి 22 : తండ్రి మందలించాడని మనస్తాపానికి గురైన కొడుకు ఆత్మహత్య చేసుకుంటానని ఫోన్ చేసి చెప్పి స్విచ్ఛాఫ్ చేసి బయటకు వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచార మిచ్చారు. పోలీసులు ఫోన్ సిగ్నల్ ఆధారంగా అబ్బాయిని ట్రేస్ చేసి తండ్రికి అప్పగించిన ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ఓర్సు రాజు కుమారుడు ధన్విక్ ఇంటర్ చదువుతున్నాడు. అయితే మంగళవారం రాత్రి మాటామాట పెరిగి కొడుకు ధన్విక్‌ను రాజు మందలించాడు. తండ్రి తిట్టడంతో ధన్విక్ రాత్రి 10:30 ప్రాంతంలో తండ్రికి ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో హైదరాబాద్‌లో ధన్విక్ బాబాయి, పిన్నికి చెప్పగా, వాళ్లు వెంటనే 100కు సమాచారమిచ్చారు. ఎస్సై పరమేశ్ పోలీసు సిబ్బంది శ్రీనివాస్, నవీన్‌ను వెంటనే కొత్తగట్టు సింగారం పంపించి విచారణ చేపట్టారు. ధన్విక్ ఫోన్ మాట్లాడిన లొకేషన్ ఆధారంగా సెర్చ్ చేసి అతడిని పట్టుకున్నారు. ధన్విక్‌ను తండ్రికి అప్పగించి కౌన్సెలింగ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

హసన్‌పర్తి, జనవరి 22 : గ్రేటర్ రెండో డివిజన్ పరిధిలోని వంగపహాడ్, గుండ్ల సింగారం, భగత్‌సింగ్ నగర్, విజయలక్ష్మి కాలనీ, పెగడపల్లి గ్రామాల్లో రూ.3.31కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో చేట్టిన పలు అభివృద్ధి పనులను బుధవారం మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతం మండలంలోని బైరాన్‌పల్లి గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ చల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

4 కిలోల గంజాయి స్వాధీనం

కాజీపేట, జనవరి 22 : కాజీపేట రైల్వే పరిసర ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన సంఘటన బుధవారం జరిగింది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై శివకృష్ణ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు రైల్వే చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో అనుమానంగా కనిపించారు. తనిఖీ చేయగా, 4 కిలోల గంజాయి లభ్యమైంది. నిందితులు ఒడిషా రాష్ట్రానికి చెందిన గమంగో దిలీప్, సంజయ్ మండల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

మద్యం బాటిళ్లు పట్టివేత..

బాపూజీనగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను పట్టుకుని బెల్టు షాపు నిర్వాహకురాలిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బాపూజీనగర్‌లో ఓ మహిళ అక్రమ మద్యం నిల్వ ఉంచి బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. హెడ్ కానిస్టేబుల్ మథిన్ పాషా సిబ్బందితో బెల్టుషాపులో తనిఖీలు నిర్వహించి రూ. 8,200 విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేసి బెల్టుషాపు నిర్వాహకురాలు విజయపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు స్పాజ్ బదిలీ టీచర్ల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

హనుమకొండ చౌరస్తా, జనవరి 22 : జిల్లాకు కేటాయించిన 134 మంది స్పాజ్ బదిలీ టీచర్లు ఈ నెల 23న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకావాలని డీఈవో వాసంతి తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బదిలీ అభ్యర్థులు ఇరువురి నిజసేవా పుస్తకాలు, లేటెస్ట్ సర్వీసు సర్టిఫికెట్లు, విడుదల ఉత్తర్వులతో హాజరుకావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.) Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

DOCUMENTS MISSING

My name is KOTHAPALLY SRINU, S/O SAMBAIAH R/o Potharajupally, Geesukonda Mandal, Warangal Dist. I lost my House Regd. Documents Gift Deed No. 2638/2023 while travelling from Gwmc ward office kareemabad to Potharajupally on my bike so if found please let me know Cell: 8008821132.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

చెట్టు మొద్దు మీద పడి వ్యక్తి మృతి

కాజీపేట, జనవరి 22 : దర్గా కాజీపేటలో ట్రాక్టర్ లోడ్ చేస్తున్న క్రమంలో ఓ చెట్టు మొద్దు ప్రమాదవశాత్తు ఓ వ్యక్తిపై పడడంతో మరణించిన ఘటన బుధవారం జరిగింది. అఫ్జల్ నగర్‌లో ఓ ఇంటి ముందు భారీగా పెరిగి వేప చెట్టును కొట్టించారు. చెట్టును ముక్కలు చేసిన తర్వాత కొందరు వ్యక్తులు ట్రాక్టర్‌లో లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ మొద్దుతో పాటు ధర్మసాగర్ మండలం ఎల్కుర్తికి చెందిన సమ్మయ్య కింద పడిపోయాడు. సమ్మయ్య డ్రైనేజీలో పడిపోగా, అతడిపై ఆ వేప మొద్దు పడింది. దీంతో సమ్మయ్య మరణించినట్లు తెలిపారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

సుబేదారి, జనవరి 22 : చైన్ స్నాచర్‌కు పాల్పడిన దొంగను హనుమకొండ పోలీసులు పట్టుకున్నారు. హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ములక విజయ్‌కుమార్ హైదరాబాద్‌లో ఉంటూ కారు డ్రైవర్‌గా పని చేసేవాడు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు కోసం చోరీలు చేయాలనే ఆలోచనతో రోడ్డుపై ఒంటరిగా వెళ్లే మహిళలను టార్గెట్‌గా ఎంచుకున్నాడు. బుధవారం కొత్తూరు జెండాలో కూరగాయలు తీసుకొని ఇంట్లోకి వెళ్తుండగా, నిందితుడు విజయ్‌కుమార్ వృద్ధురాలి మెడలోని గోల్డ్ చైన్ లాక్కెళ్లాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీసీ కెమెరాల పుటేజీ ద్వారా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతడి నుంచి 45గ్రాముల గోల్డ్ చైన్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గతంలో నిందితుడు విజయ్‌కుమార్ ఖమ్మం, జనగామ, వరంగల్, కాజీపేట, పర్వతగిరి, సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు.

దొంగ అరెస్ట్..

బంగారు అభరణాల చోరీలకు పాల్పడిన దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా కరక్కాల గూడేనికి చెందిన సన్నిధి ఆంజనేయులు జల్సాలకు అలవాటు పడి బాలసముద్రం చిల్డ్రన్స్ పార్కు సమీపంలో తాళం వేసిన ఇంట్లో 5 గ్రాముల గోల్డ్, 61గ్రాముల వెండి చోరీ చేశాడు. బుధవారం హంటర్‌రోడ్డులో అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అరెస్ట్ చేశారు.

టెమ్జూ నూతన కార్